ఓం హరిః.

శ్రీగురుభ్యోనమః.

# బాలభారతము.

## మొదటి ప్రకరణము.

-:)o(:-

### చంద్రవంశము.

శీతలకిరణ ప్రసారమునఁ బ్రపంచ మంతయు సుఖింపఁజేయుచున్న చంద్రుని చల్లదనమునకు మనమందఱము సంతోషించుచుందుముగదా! మఱియు! ఆతనికిరణములు సర్వకాలములందుఁ దనప్రకాశము, నిదానింప నొకానొకప్పుడు కళామయుఁడై జనకుఁడు తనసంతానముఁ జూచుచుండుట ననుకరించుచుండును. చంద్రునికిఁ బ్రీతియాసక్తి మనదేశముపై నుండుట సహజము. ఏలయన నిది యతని సంతానము పాలించిన రాజ్యము.

చక్రవర్తులందఱిలోఁ బ్రసిద్ధిగాంచిన పురూరవుఁ డాతని మనుమఁడు. ఆతనివంశమునందె పుట్టి నహుషుఁడింద్రుఁడయ్యెను. యయాతి రాజర్షియై నిస్తులతపమొనరించి బ్రహ్మాదిలోకములందు వేలకు వేలుసంవత్సరములు నివసించెను. భరతుఁడు దేశమంతకుఁ దనపేరు వచ్చునటుల దిగ్విజయముచేసి

పాలించెను. ఆకారణముననే మనదేశము నేఁడును భరతఖండ మనుచున్నారు మఱియు భరతునివంశమును వర్ణించిన లోకోత్తరగ్రంథమునకు మహాభారతమని పేరు సైనఁ జెప్పినవారలే కాక మఱియును నేకు లింద్రియనిగ్రహులుఁ దపశ్శాలురునగు భూపాలు రీవంశమునఁ బుట్టిరి.

అట్టిభరతవంశమునందు, శంతనుఁడను నొకానొక రాజు కలఁడు. మహిమయందాతఁడుఁ దనపూర్వులకుఁ దీసిపోవువాఁడు కాఁడు. ఒకనాఁడాతఁడు గంగాతీరమున విహరించుచుండెను. గంగయు మానవస్త్రీరూపమున నచ్చటికి వచ్చెను. రాజాయనుపమానలావణ్యరాశినిఁ గాంచి, మోహపరవశుఁడయ్యెను. గంగయు శంతనుఁ జూచి మనసుదగులఁ గొనెను. ఇటులఁ బరస్పరము ననురాగభరితులైనవారలు గాంధర్వవిధానమున వివాహము చేసికొనిరి. వారికెనమండుగురు కుమారులు జన్మించిరి. ఎంతమందిపుట్టిన నేమి ? తుదకు వారి కడగొట్టు కొడుకు భీష్ముఁడనువాఁడు మాత్రము మిగిలెను. అతఁడు బహుబలశాలి యయ్యెను. ధర్మశాస్త్రములు వేదములు బాగుగ నభ్యసించెను. పరశురాముని సేవించి యతనియొద్ద ధనుర్వేదముఁ జెప్పుకొనెను. యౌవనమునాఁటికె భీష్మునతోఁ జాలినవాఁ డొకఁడును లేఁడని ప్రజలు చెప్పుకొనిరి.

ఇటులుండ శంతనునకు ప్రియభార్య లోకాంతరగతయైనందువలన మరలవివాహమాడవలయునని కోరికకలిగెను. దాశరాజునకు సత్యవతియనుకొమార్తె యుండెను. ఆమెమిగుల సౌం

సత్యవతి. ఆమెం బెండ్లాడఁదలఁచి శంతనుఁడా మెజనకునకుఁ దనయభిప్రాయము మెఱిఁగించెను. అంత దాశరాజు "రాజా! మీరు చెప్పినది మంచిమాటయె మీతోసంబంధము జేయుట కన్న మాకుగౌరవముఁగలదా. ఐననొకటి చెప్పెదను. మీకు భీష్ముఁడు పెద్దకొడుకుకలఁడు. రాజ్యము వానికేఁబోవును. నామనుమలు వానిని నాశ్రయించి బ్రతుకవలసివచ్చును. ఇది నాకిష్టములేదు" అని చెప్పెను. శంతనునికోరిక నెరవేరదయ్యెను. మనోవిచారమునను నాతఁడు నానాటికి [illegible]. తండ్రిహృదయవ్యథ భీష్ముఁడు గ్రహించి దాశరాజుం బిలిచి పెద్దలసమక్షమున "నాజనకునిసంతోషముఁగోరి నేను రాజ్యము వదలుకొనుచున్నాను. నాకు సంతానముగలుగక యుండునట్లు శాశ్వతబ్రహ్మచర్యము చేసెదను. ఇప్పుడు దాశరాజా! సత్యవతిని మాజనకులకు వివాహముచేయుము" అని చెప్పెను. దాశరాజును బెంగవదలి కూతుని శంతనునకిచ్చెను. శంతనుఁడు కుమారుని యౌదార్యమునకు మెచ్చి "నాయనా! నీకు స్వచ్ఛందమరణముకలుగును. నీయిష్టములేనిదే నిన్నెవ్వరుఁ జంపలేరు" అని వరమిచ్చెను.

సత్యవతికి చిత్రాంగదవిచిత్రవీర్యులనునిద్దఱుపుత్రులు గలిగిరి. చిత్రాంగదుఁడు చిన్నతనమునందే కాలధర్మమునొంది నందున శంతనునితరువాత విచిత్రవీర్యుఁడు రాజయ్యెను.

భీష్ముఁడు తనతమ్మునకు నిహలోకవైభవము నడుపుచుండెను. భీష్మునివలన రాజులందఱు బెదరి విచిత్రవీర్యునితో స్నేహముచేసిరి. కాశీరాజు తనకూఁతులకు స్వయంవరము

పవేష్టింపననుకూలమగు మంచములను నిర్మించిరి. తోరణములుగట్టిరి. పూవులు చల్లిరి. భవనముల నందు కనకకందుకములు వ్రేలఁగట్టిరి.

అంత నొకశుభదినమున "నేఁడు కుమారుల యస్త్రవిద్యానైపుణ్యము చూపెదరని" నగరమునఁ జాటించిరి. ఆనాఁడు రంగప్రదేశమంతయు జనులతో నిండియుండెను. భీష్మాదివృద్ధులు మంత్రులుఁ దమతమ తావులఁ గూర్చుండిరి. ధృతరాష్ట్రుఁడు గాంధారితో సింహాసన మధిష్ఠించెను. అంతఃపురకాంతలు వచ్చి తమ ప్రత్యేకస్థానముల నిలిచిరి. కుంతియుఁ దన కుమారుల విద్యాప్రదర్శనఁ జూడవచ్చెను. ద్రోణుఁడు తన శిష్యులతో వచ్చి రంగమధ్యమున నిలిచి యొకరి వెనుక నొకనిఁ బంపి వానినొక్కొక్క శస్త్రవిద్యయందుఁ బ్రదర్శనము గావింప నాజ్ఞాపించెను. ఆవిధమున రాజకుమారులు కొందఱుకత్తితోడను గొందఱు గదలతోడను గొందఱు విండ్లతోడను శస్త్రప్రయోగములు చూపించిరి. కొందఱు మల్లయుద్ధమున నేర్పు చూపిరి. రాజకుమారులందఱు నేగిన వెనుక నర్జునుఁడు రంగమధ్యమునకు వచ్చెను. ముందుగా ద్రోణునకు నమస్కరించి పిమ్మటఁ బెద్దల యనుమతిఁబడసి యంత తన శరలాఘవముఁ జూప మొదలుపెట్టెను. బహుశరముల నొక లక్ష్యముఁ గొట్టుటయు నొక్క పర్యాయమె యనేక బాణములు బహులక్ష్యములయందుఁ బ్రయోగించుటయు మొదలగు చిత్రముల నాతఁడు చూపించెను.

మఱియు నాతనియస్త్రముల మహిమవలన రంగమందలి జనులకంధకారమును నాయంధకారమును దొలఁగించుటయు నిప్పులు గాలుపు వెలుఁగును, వెలుఁగును మఱుఁగు పఱుచు మేఘములును, మేఘములనుఁ జెదరఁగొట్టు ఝంఝానిలములనుఁ గానిపించుచు రంగమంతయుఁ జిత్రపరంపరలచే నలరఁగించి మెప్పునందెను.

ద్రోణుని శిష్యులలోఁ గర్ణుఁడను సూతపుత్రుఁడు నొకఁడుగలఁడు. వానినందఱు సూతపుత్రుఁ డనుకొనినను నిజముగ వాఁడు రాజకుమారుఁడే. కుంతీదేవి వివాహమునకుఁ బూర్వము చిన్నతనమునఁ దెలియక తనకొక కుమారుఁడు కావలెనని సూర్యునిఁ బ్రార్థించెను. ఆమెకోర్కెఁ దీర్ప సూర్యుఁడు తనలోకమునుండి దిగివచ్చి యామెకొక కుమారు ననుగ్రహించెను. కన్యకకుఁ గుమారుఁడు కలిగెనని నలుగురెఱుఁగుదురను భయమున నాబాలుని నామె గంపనుంచి గంగలోఁ బడవైచెను. ప్రవాహమునఁ గొట్టుకొని పోవుచున్న యా గంపనొక సూతుఁడు తీసి యందలి పిల్లవానిఁ బెంచి పెద్దవానిఁ జేసెను. ఈరహస్యమెవరికిఁ దెలియక కర్ణుఁడు సూతపుత్రుఁ డని చెప్పుకొనుచుందురు. కర్ణుఁడును ద్రోణాచార్యునికడ శస్త్రాభ్యాసము చేయుచునే యుండునఁ బరశురాము నాశ్రయించి ధనుర్వేద మభ్యసించెను. వాఁడిప్పుడు వచ్చి రంగము నడిమి 'యర్జునా! నీవే గొప్పవాఁడ వనుకొకుము. నీవు చూపిన చిత్రములు కొన్ని మేమును జూపఁగలము' మని యధిక్షేపించి యర్జునుని ద్వంద్వయుద్ధమునకుఁ బిలిచెను. అప్పుడు భీష్మాదివృద్ధు లడ్డు నిలిచి 'నీకులగోత్రములు తెలియనిదే నీతో ద్వంద్వయుద్ధము చేయఁ'డనిరి.

'ఇది యేమివిపరీతమో' యని కుంతి లోనికిఁ జని, మీకువచ్చిన యాపద యేమని యాబ్రాహ్మణు నడిగెను. అతఁడు "ఈ యగ్రహారమున కామడదూరమున గుహయందు నొక రాక్షసుఁడు గలఁడు. వాఁడీపట్టణముఁ గాపాడుచుండును. దానికై మేము వానికింటివరుసగఁ బ్రతిదినము నొక మనుష్యుని రెండుదున్నలఁ గట్టిన బండెడన్నమునుఁ బంపుకొనవలయును. నేఁడు మావంతువచ్చిన" దని చెప్పెను. కుంతియు బ్రాహ్మణుఁడు తనకిదివఱకుఁ జేసిన మేలునకు మారుమేలు చేయఁదగుసమయము వచ్చె నని తనలో సంతోషించి, "యయ్యా, నాకైదుగురు కుమారులుగలరు. వారిలో నొక్కనిఁ బంపెద" నని చెప్పెను. ఆమాటలువిని బ్రాహ్మణుఁ డదరిపడి "తల్లీ! యెంతమాట!. నాయింటికివచ్చి తలదాఁచుకొన్న మిమ్ము రక్షించుటకు బదులుగ నాకొఱకు మిమ్ముఁ జావనిచ్చుటా!" యనెను. కుంతియంతట వినువక భీముని జూచి, "యయ్యా! వీఁడిదివఱకెందఱనో రాక్షసులఁ జంపినాఁడు. బకునిఁ గూడ జంపును. అదియెఱిగియే వీనినిఁ బంపెదననుచున్నా" నని యొప్పించెను. భీముఁడును దనకుఁ జేతులతీఁట పోవునటులఁ బోరుదొరకెనని సంతోషించి బ్రాహ్మణునిఁ గాంచి "మీరు నాకు ముందుగాఁ గడుపునిండ భోజనము పెట్టవలయును. తరువాత రాక్షసునిఁ జంపెద" నని చెప్పెను. ఆబ్రాహ్మణుఁడును సంతోషించి భీమునకుఁ బిండివంటలతో సంతుష్టిగ భోజనముఁ బెట్టించెను.

బోయి "నే నేకవస్త్రను నన్నుఁదాఁకవలద"నియేడ్చెను. కర్ణుఁ "డీమె యేకవస్త్రయైన నేమి? విగతవస్త్రయైన నేమి? అయిదు గురు మగలున్నదాని నెట్టులదెచ్చినఁ దేవచ్చు" ననెను. దుశ్శాసనుఁ డామె జుట్టుపట్టి యీడ్చికొనివచ్చెను.

దుర్యోధనుఁడు కర్ణునిమాట లుపశ్రుతిగ రాక్షసవృత్తి నుప్పొంగి "విప్పరా! దీనిబట్టు" యని యఱచెను. ద్రౌపది మహాదైన్యమున భగవంతునిఁదలఁచి దేవా! నన్ను రక్షింపుము. నేను పతివ్రతనైతి నేని నామానము సంరక్షింపు మని ప్రార్థించెను. దుశ్శాసనుఁడు పుట్టమూడ్చుసరికి మఱియొక పుట్ట మడుగునఁ గానిపించుచుండెను. విప్పినబట్టలన్నియుఁ బెద్దమేటి యయ్యెను. దుశ్శాసనుఁ డేమియుఁ జేయలేక నిలిచెను. ఇది యంతయుఁజూచి భీముఁడుగ్రమూర్తియై నాభార్య నిట్లు లవమానించిన యీదురాత్మునిగుండెలు బ్రద్దలుచేసి వేఁడినెత్తురు త్రాగెద"నని గర్జించెను. సభాసదులందఱు "భీమసేనా! యిది కోపమునకు సమయముకాదు. శాంతింపుము"ని యతని నాపిరి. భీమసేను నాటోపముఁజూచి దుర్యోధనుఁడు నవ్వుచు తనతొడఁగొట్టి ద్రౌపదినివచ్చియిచ్చటఁగూర్చుండుమని పిలిచెను. భీముఁడుగ్రమూర్తియై నాభార్య నిట్లుఁ దొడపైఁగూర్చుండరమ్మని పిలిచిన వీనితొడలు విఱుగఁగొట్టి చంపెద నని యార్చెను. సభాజనులందఱు గొల్లుమనిరి. ధృతరాష్ట్రుని నిందించిరి. దుర్యోధనుని దిట్టిరి. భీష్మాదులను గూడఁ దూల నాడిరి. ఈవిధముగఁ గోలాహలములతో సభ ముగిసెను.

సోదరులప్రతిజ్ఞలందలపోసి యూరకుండెను. మఱియుఁ గొంతసేపటికి వాఁడు మేలుకొని తమపరాభవమునకుసిగ్గుపడి హస్తినాపురమునకుఁ బోవమరలిరి. అర్జునుఁడును వారినిగొంతవఱకుఁ దఱిమి భీష్మద్రోణులకు వినఁబడునట్లుగాఁ 'బోయివచ్చెద' నని చెప్పి దుర్యోధనునితోఁ జెప్పునట్లుగ ముకుటాగ్రరత్నముల రెండుబాణములచేఁ బడగొట్టి వెనుకకుఁ దిరిగెను.

మరల శమీవృక్షముదగ్గఱకువచ్చి రథమాపి, దివ్యకిరీట కవచ దేవదత్తముల నంతర్ధానమొందించి గాండీవతూణీరముల ను బదిలముగఁ జెట్టుపైనుంచి యప్పటియట్ల దాఁచియింటికివచ్చుచు నర్జునుఁ డుత్తరునితోఁ “కుమారా! కౌరవబలములను నీవే గెలిచినట్లు చెప్పుము. క్రమక్రమముగ నిజము తెలియును లే” యనెను. ఉత్తరుఁడు నట్లె “చేసెద” ననెను.

వీరిట్లుండ నచ్చటఁ బోరాటము నడుపుచుండి, సుశర్మనోడించి విరటుఁడు పురప్రవేశము చేసెను. అంతఃపురమునకువచ్చిన తోడనే యుత్తరుఁ డాహవమొనరింపఁబోయెనని చెప్పిరి. పాపము! వృద్ధభూవరుఁడు కుమారుఁడేమయ్యెనో యని తహతహపడుచుండెను. ఎట్లైనఁ గాలముఁ గడపఁ దలఁచి ధర్మరాజు నాతఁడు జూదమాడుచుండిరి. అంతలో నొకఁడువచ్చి యుత్తరుని విజయ మవనీశునకుఁ జెప్పెను. విరటుఁ డానందతరంగితాంతరంగుఁడై నగరమున నుత్తరువిజయము బ్రకటింప నాజ్ఞాపించెను. ఆ మాటలువిని ధర్మరాజు! “రాజా! యుత్తరుఁడా సేన జయింపలే

కృపకృతవర్మాశ్వత్థామలును దుర్యోధనును వెదకుచుండిరి. మఱియుఁ ద్రోణుఁ నన్యాయముగఁ జంపిన పాంచాలుర యంతముఁజూడ నశ్వత్థామ దీక్షవహించి యుండెను. వారునుఁ దిరిగితిరిగి ద్వైపాయనహ్రదమునుఁజేరి "దుర్యోధనా" యనియఱచ దుర్యోధనుఁడు లోపలినుండి పలికెను. వీరిమాటలనవిూపమున నె పాండవసైనికులకాహారార్థము వేఁటకు వచ్చిన కొందఱువిని భీమునితోఁ జెప్పిరి. భీముఁడు యుధిష్ఠిరునకుఁ జెప్పెను.

పాండవులంత ద్వైపాయనహ్రదమునకువచ్చిరి. యుధిష్ఠిరుఁడాతీరమున నిలిచి, దుర్యోధనుఁబిలిచి, "పౌరుషహీనముగ నిటులేలదాఁగెదవు? రమ్ము మాతో యుద్ధముచేయుము, చచ్చిన స్వర్గమనుభవించెదవు, బ్రతికిన సామ్రాజ్యమేలెద" 'వనెను. దుర్యోధనుఁడతని మాటలువిని "యుధిష్ఠిరా! నాసహజన్ములందఱు మృతిఁబొందిరి. వారు లేనిరాజ్యము నాకడవివంటిది. నీవారందఱు క్షేమముగనున్నారు. ఈ రాజ్యము నీకిచ్చెద, నీవేయేలుము'' నెను. యుధిష్ఠిరుఁడప్పుడు "దుర్యోధనా! రాచపుట్టువుపుట్టి నీవలన దానముపట్టుదునా? యుద్ధమునకువచ్చినప్పుడు వీరందఱుఁ జచ్చెదరని తెలియదా? రమ్ము! మాలో నొకనితో ద్వంద్వయుద్ధముచేయుము. నీవుగెలిచిన రాజ్యమంతయుఁ గైకొనుము. మావాఁడు గెలిచిన మాకి''మ్మనెను.

యుధిష్ఠిరుని ధర్మవాక్యముల కలిగి దుర్యోధనుఁడు

నీటనుండిబయటికి వచ్చెను. వచ్చునప్పుడాతఁడు తనగదఁగూడ దెచ్చుకొనెను.

ఈవిధముగ నీటనుండివచ్చి యాతఁడు పాండవులతో శమంతపంచకమునకుఁబోయి యచ్చట జిన్ననాఁటనుండియుఁ దనకసూయాస్పదుఁడైన భీమునిఁ దనతో గదాయుద్ధ మొనర్పుమనెను. అందఱు నందుకు సమ్మతించిరి. భీముఁడు దుర్యోధనునితోఁ దలపడెను. తక్కినవారందఱా చెఱువుల గట్టున వీరింజూచుచుఁ గూర్చుండిరి. బలరాముఁడు వీరి యుద్ధముఁ జూడం దపము మానివచ్చెను.

ఆశమంతపంచకమున భీమదుర్యోధనులు భీకరముగఁ బోరిరి. గదావిన్యాసమునఁ జిత్రములనేకములు చూపిరి. దుర్యోధనుని దెబ్బలకు భీముఁడదరిపడెను దెబ్బలకుఁజితికి వాని మేనినుండి రక్తధారలు గారుచుండెను. యుధిష్ఠిరుని గుండెలలో రాయిపడెను. అంత గృష్ణుఁడు లేచి, „గెలుచును. మనభీముఁడే గెలుచు" నని తొడఁగొట్టెను. ఆచప్పుడువిని నంతనె భీమునకుఁ దానొనర్చిన ప్రతిజ్ఞ జ్ఞాపకమువచ్చి దుర్యోధనుం దొడలపైఁగొట్టుటకు నిదానించుచుండెను. ఆసమయమున దుర్యోధనుఁడు తన విరోధి శిరోధి నగలింపఁ దటాలున నెగిరెను. ఆయెగురునప్పుడు వానితొడలు బయల్పడెను. భీముఁడు తిన్నఁగఁ దనగదతో వానిపై బెట్టెను. తొడలువిఱిగి దుర్యోధనుఁడు నేలఁగూలెను.

దన పరాజయ మొప్పుకొని శిరోరత్నము నిచ్చెను. అది చూచి ద్రౌపది తనప్రతిజ్ఞ మానుకొనెను.

యుద్ధమింతటఁ ముగిసెను. దుర్యోధనాదికుమారులు చచ్చిరని విని ధృతరాష్ట్రుఁడు మిక్కిలి శోకించెను. గాంధారి మొదలగు నంతఃపురకాంతలుఁ గరుణాక్రాంతలై మందిరమంతయు దుఃఖారవముల మాఱుమ్రోగునట్టుల నేడ్చిరి. అంత ధృతరాష్ట్రుఁడు గాంధారియుఁ గోడండ్రును శోకారవములతో మలినపరిధానములతో విముక్తవేణీభారములతోఁ దన వెంట రా మృతబంధుజనుల కంత్యసంస్కారము లొనరింప నాహవభూమికి బయలు దేరెను. నాఁడు మహాపతివ్రత ద్రౌపదిపడిన యుసురిట్లు పరిణమించెను.

శ్రీకృష్ణుఁడును పాండవులు నతనిఁజూడఁబోయిరి. యుధిష్ఠిరునిఁ గౌఁగిలించుకొని ధృతరాష్ట్రుఁ డేడ్చెను. తర్వాత నాముసలిరాజు భీముఁడెక్కడయని యడిగెను. శ్రీకృష్ణుఁ డాతని తొందరఁజూచి యినుపబొమ్మ నొకదాని నచ్చటఁబెట్టించెను. ధృతరాష్ట్రుఁడును వచ్చి దానినిగట్టిగఁ గౌఁగిలించుకొనెను. ఆ సందిటిబల మేమొకాని యినుము తుత్తుమురయ్యెను. ధృతరాష్ట్రుఁ డామహాప్రయత్నమున సొమ్మసిలి భీముఁడుచచ్చెనని తలఁచి “హా! భీమసేనా” యని నేలఁబడెను. కొంతవడి కాతఁడు లేచెను. అంత శ్రీకృష్ణుఁడు “రాజా! నీకింతమోహమేల? నీకుమారుని దుర్నయమున నింత పుట్టినది” యనెను. ధృతరాష్ట్రుఁ డామాటలువిని నేను పుత్రశోకప్రమాదమునఁ

బడి యిటులఁ జేసితి. నేనొనర్చినదితప్పె. నన్నుక్షమింపవలయు ననెను. ఆతని దైన్యమును జూచి యుధిష్ఠిరుఁడు మిగుల దయాసంచలితమానసుఁడయ్యెను. పిమ్మట వారుచితరీతి సంగ్రామమునఁ జచ్చిన బంధుజనులకుఁ బారలౌకికక్రియలొనర్చిరి.

అంత దుర్యోధనాదికుమారులకు నివాపములొసఁగు నవసరమున గాంధారి మహాశోకరోషరసావేశకలుషితాంతరంగముతోఁ దననేత్రపట్టము నొకయింత పైకిబట్టి పాండవ విజయసంధాత కావున శ్రీకృష్ణుని నిలువున దహింపఁ దలఁచి యతనిపాదములపైఁ దన కన్నుల నిల్పెను. అంతలో నామె పతివ్రతాగ్నితేజమునఁ బాదములు చుఱుక్కుమన శ్రీకృష్ణుడు వెనుకకు లాగికొని "తల్లీ! శ్రీవ్యాసమహర్షి సమక్షమున నీకుమారుఁడెట్లుప్రవర్తించెనో తలఁచుకొను"మనెను. గాంధారియు సద్దికొని "కృష్ణా! నీవు సమర్థుఁడవయ్యు మావంశము వారిపోరు మాన్పక చూచుచు నూరకుంటివి. కావున నీ వంశమువారు నిటులె యొండొరులఁ జంపికొనుచుండఁ జూచుచు నేమియుఁ జేయలేక పోయెదవు గాక. నేఁటినుండి ముప్పదియాఱవయేట నీవరణ్యమున దిక్కుమాలి చత్తువుగాక" యని శపించెను.

ధృతరాష్ట్రుని కేమియు లోపములేక దినములేగుచుండెను. యుధిష్ఠిరుఁ డొనరించు ప్రతిపత్తిచే ధృతరాష్ట్రునకుఁ బుత్రులు లేని విచారముకొంత యుపశమించెను. కానిభీమునకు మాత్రము పెదతండ్రియందు కోపము శాంతింపలేదు. యుధిష్ఠిరుఁ డున్నపుడు మాటాడకపోయిన నాతనివెనుక నంధభూపతి నేదైన ననుచుండువాఁడు "నన్ను జంపఁ దలఁచి నా భార్యనవమానించి యడవులకుఁ బంపె నన్నేకబాధలుపెట్టినప్పు డని నేనెట్లు మఱపఁగలను? నాకష్టములన్నిటికిఁ బట్టిన" వనుచుండెడువాఁడు. ధృతరాష్ట్రుని మాటలలోకింత కలవముగఁ బోవుచుండెను.

అదియుఁగాక వార్ధకమున నరణ్యమునఁ గాలక్షేపము చేయు టార్యావర్త భూపాలుర కాచారము! కావున ధృతరాష్ట్రుఁడరణ్యమున వానప్రస్థాశ్రమమునఁ గాలక్షేపముఁ జేయఁ దలఁచి తనకోర్కె ధర్మజునకుఁ జెప్పెను. ధర్మజుఁడాతని వయస్సును, గ్రుడ్డితనముఁ దలఁచి యరణ్యవాసము వలదని వేఁడుకొనెను. కాని ధృతరాష్ట్రుఁడు తనపూనిక మానఁడందునఁ దుదకుసమ్మతించెను. అప్పుడాయంధభూపతి పురవాసులందఱిఁ బిలిపించి యొకపెద్దసభ చేసి తన యభిప్రాయము సభాసదుల కెఱింగించెను. ఆసభయందు పురవాసులపక్షమున శంభుఁడను నొకబ్రాహ్మణుఁడు వచ్చి "ధృతరాష్ట్రుని యందు మాకందఱకు ననురాగమేకాని మఱియొకటి లేదు. ఆయన ప్రభుత్వమున సుఖముగ నుంటిమి. కురుక్షేత్రయుద్ధ మాయన కేమియు దెలి

యము. ఆయన కే పాపమును లేదు. వానప్రస్థాశ్రమమున నాయన కక్షయ పుణ్యలోకము ప్రాప్తించుఁగాక" యని యుపన్యసించెను. ధృతరాష్ట్రుఁడు నొకపూర్ణిమనాఁడు కడసారిగ మృతబంధుజనులకందఱకుఁ దిలోదకము లిచ్చి గోదాన భూదాన హిరణ్యదానములు చేసి యరణ్యమునకుఁ బోయెను. అతనితో గాంధారియుఁ గుంతియు సంజయుఁడును విదురుఁడును గూడ నేగిరి.

అట్లుఁ జని వారు కురుక్షేత్రసమీపమున శతయూపుఁడను నొక రాజర్షి యాశ్రమమునకుఁ బోయి యచ్చట వన్యఫలాశనులై తప మొనరించుచుండిరి. కొన్నిమాసములైన పిమ్మట ధర్మరాజు వారిం జూడఁబోయెను. అతఁడువచ్చునంతకు విదురుఁ డవసానావస్థయందుండెను. ధర్మరాజు చూచినంతనె విదురుఁడు దూరముగఁ బరువెత్తెను. ధర్మజుఁడు నాతని వెంబడించెను. తుదకతఁడొక చెట్టునకుఁ జేరఁబడి నిలిచెను. అంతవాని శరీరమునుండి దివ్యతేజ మొకటి ధర్మజుని జేరెను. విదురుని శరీరము నేలపైఁబడెను. ధృతరాష్ట్రాదు లవిదురునకుఁ బరలోకక్రియలు చేసిరి. ధర్మరాజు హస్తినాపురమునకుఁ బోయెను. ధర్మరాజు హస్తినాపురమునకుఁ బోయిన తరువాత ధృతరాష్ట్రుఁడు నతనివారును గంగాద్వారమునకుఁ జనిరి. అచ్చట వారుకొంతకాలము నిలచిరి. పిమ్మట కురుక్షేత్రమునకుఁ బ్రయాణమై వచ్చుచుండిరి. మార్గమందొకనాఁడు పెనుగాలి వీచి యడవి యంటుకొనెను. నిరంతరోపవాసములఁ గృశించియున్న వా రాయగ్నినుండి వెలువడ నేరక యొకచోఁ గూర్చుండి

రమునకు గొనిపోవుటకును వారిని సంరక్షింప నతని నియమించి తాను దపోవనమున కేగెను. అచ్చట బలరాముఁడు తపము చేయుచుండెనని చెప్పితిమికదా! శ్రీకృష్ణుఁ డచ్చటకుఁ బోవునప్పటికే బలరాముని నోటనుండి మహాసర్ప మొకటి బయలు వెడలి యాకాశమున కెగిరెను. బలరాముఁడు శేషునియవతారము గావున నాతని దేహాంశ మాగతి నమరలోకముఁ జేరెను. శ్రీకృష్ణుఁడును యోగధ్యానపరుఁడై యొడలినిండఁ బీతాంబరముఁ గప్పికొని యొక చెట్టుక్రిందఁ బరుండెను. దూరమందొక వేటకాఁడు శ్రీకృష్ణునిఁ జూచి పెద్దలేడి యనుకొని తనబాణముతోఁ గొట్టెను. ఆవేటునఁ బడిన కళేబరముఁ జేకొన నాబోయవాఁడు దగ్గఱకు వచ్చి చూడ నక్కటా! ద్వారకానాథుఁడు! శ్రీకృష్ణుఁడు వానికి దుఃఖోపశమనము చేసి పంపెను. కొంతసేపటికిఁ దానును బ్రాణములు వదలెను.

యాదవప్రళయము విని యర్జునుఁడు ద్వారక కేతెంచెను. ఆతఁడు వచ్చునప్పటికి శ్రీకృష్ణాంతఃపురమంతయు శోకాకులమై యుండెను. మఱునాఁడు వసుదేవుఁడు గూడఁ జనిపోయెను. అర్జునుఁడు యాదవాంగనలఁ దోడ్కొని హస్తినాపురమున కామేడవనాఁడు ప్రయాణమయ్యెను. వా రొక యడుగు నడచుకొలఁది సముద్రమున నొక కెరటము లేచుచుండెను. వారు పొలిమేర దాఁటినతోడనె సముద్ర ముద్దండముగఁ బొంగి పట్టణముం గుడిచివైచెను.

అర్జునుఁ డాయాదవాంగనలతోఁ గొంతదూరము పోవ నచ్చటఁ గొందఱు కిరాతు లతని నడ్డగించి స్త్రీలఁ జెఱపట్టిరి. అర్జునుఁడు దస్యులఁ జంపఁదలఁచి గాండీవ మెత్తెను గాని దాని ని వంపఁజాలఁడయ్యె. అకటా! కాలమహిమ! వార్ధకమున వా నిబల మంతయు నశించెను. తన్నుఁ శరణుజొచ్చినయాదువారి నాతఁడు రక్షింపలేక పోయెను.

చోరు లెత్తుకొనిపోవ మిగిలినవారితో నతఁడు హస్తి నాపురసమీపమునకు వచ్చెను. అచ్చట నతనికి వ్యాసుఁ డెదు రయ్యెను. అతఁ డామునికిఁ దనకుఁ గలిగినపరాభవము చెప్పుకొని విలపించెను. వ్యాసుఁ డాతని విచారము గాంచి కుమారా! మీ రొకనిమిత్తము భూలోకమున నవతరించి నారు. మీరు చేయఁదగిన చర్యపూర్తియైనది. ఇఁక మీరు సన్యసింపవలయు" ననెను.

హస్తినాపురమునకు వచ్చి యర్జునుఁ డామునిమాట లన్నతోఁ జెప్పెను. యుధిష్ఠిరుఁ డామాటలు విని యాశ్రమ వాసము చేయఁదలఁచి తనయభిప్రాయము భీమాదులకుఁ జెప్పెను. వారు నతని ననుగమింపఁ గృతనిశ్చయులైరి.

వెనుక నశ్వత్థామ పాండవనారీగర్భములు హరించె ననియుఁ గృష్ణుఁ డం దొకకాంతగర్భము గాఁచెద నని ప్రతి జ్ఞ చేసె ననియు వింటిమి. పిమ్మట నొకరితరువాత నొకరు పాండవకాంతలు ప్రసవించి మృతశిశువులఁ గనిరి. అభిమన్యు నిభార్య యగు నుత్తరయు నొకమృతశిశువుం గనెను. కృష్ణు

డాకుమారిని బునర్జీవితుం జేసెను. వాఁడిప్పుడు యౌవనము వచ్చి యౌవరాజ్యాభిషేకమునకు సిద్ధముగ నుండె వాఁడె పరీక్షితుఁడు.

యుధిష్ఠిరుడు తానరణ్యమునకుఁ బోవఁదలఁచెను గాన రాజ్యమంతయు నభిమన్యుకుమారున కిచ్చెను. వానికిఁ గృపా చార్యు నాచార్యునిఁ జేసెను. యుయుత్సునకు సైన్యాధిపత్య మిచ్చెను. ఇంద్రప్రస్థభాగము వజ్రుఁ డనుయాదవున కిచ్చి వానిని యాదవాంగనలందఱుఁ గాపాడ నాజ్ఞాపించెను. అంత నొకసుముహూర్తమున ధౌమ్యాది బ్రాహ్మణుల కనంతదక్షిణ లిచ్చి, గార్హస్థాగ్న్యుద్వాసనముఁ జేసి యరణ్యమునకు బ్రయాణమయ్యెను. భీమార్జుననకులసహదేవులును ద్రౌపదియు నతని వెంట వచ్చిరి.

హస్తినాపురము వదలి వెడలునపుడు పరీక్షితుఁడునుఁ బురవాసులు వారలఁ గొంతదూరము సాగనంపి తమతమ యిండ్లకుఁ బోయిరి పురవాసులందఱుఁ జనినపిమ్మట వారితో వచ్చినసారమేయ మొకటి పాండవుల వెంటఁబడి కొట్టిననుఁ బోకుండెను. ధర్మరాజు తనతమ్ములతో దానిఁ గొట్టవల దని "యిది మనల నాశ్రయించి వచ్చుచున్నది. రానిండు నెను" ఇటుల వారు తూర్పుగఁ బోయి సముద్రతీరమునకు వచ్చిరి. ఒక నాఁ డచ్చట వారి కొకదివ్యతేజము ప్రత్యక్షమై యంభోద మహారవగంభీరవాక్యముల వారాశితరంగగర్జాయమానవచో గుంభనముల "నర్జునా! నేనగ్నిదేవుఁడను. వెనుక ఖాండవ

దనయంతటి జ్ఞానసంపన్నుఁడు లేఁ డనుకొనుచుండును. ఆపాప మున వీఁడు కూలె" ననెను. ఇఁకఁ గొంతదూర మేగిన తర్వాత నకులుఁడు క్రిందఁబడెను. భీముఁడు కన్నీళ్లు నించుచు, "అన్నా! నకులుఁడును బడినాఁడేమి" యనెను. యుధిష్ఠిరుఁడు "వీనికిఁ దనయంత యందమైనవాఁడు లేఁ డని గర్వము. దానివలన వీఁడు చచ్చె" ననెను, పిమ్మట వా రెప్పటివలెనె నడువసాగిరి. మఱికొంతనడిచి నర్జునుఁడు పడెను. భీమునికి గుండె పగిలిన ట్లయ్యెను. "అన్నా! మనయర్జునుఁ డేమితప్పు చేసెను? ఇటులఁ గూలినాఁ" డనెను. యుధిష్ఠిరుఁడు "వీనికిఁ దనయంతటి విలుకాఁ డు లేఁ డని గర్వము. కౌరవబలమంతయు నొకదినమునఁ జం పెద నని చెప్పి యటులఁ జేయలేకపోయెను, ఆదోషమున వీఁ డు చచ్చె" ననెను. ఇంకను గొంతదూరము పోవునటికి భీముఁ డు క్రిందఁబడెను. అటులఁబడి యాతఁడు దైన్యమున నన్నను జూచి "యన్నా! నే నేమి తప్పుచేసితి" ననెను. యుధిష్ఠిరుఁడు "భీమసేనా! నీవు భోజనప్రియుఁడ వయ్యి నితరులకుఁ బెట్టవల యు నని యెన్నఁడు ననుకొనలేదు. ఆ దోషమున నీవు కూలితి" వనెను.

ఇటుల భార్యాసహోదరవిహీనుఁడై ధర్మరాజు సారమేయద్వితీయుఁ డగుచు మేరుశిఖర మెక్కఁ దొడఁగెను. అంతలో నింద్రుఁడు ధగధగాయమాన విమానమెక్కి యతని యెదుటఁ గానిపించి, "ధర్మనందనా! నిన్ను స్వర్గమునకుఁ గొనిపోవ వచ్చితిని. విమాన మెక్కు" మనెను. ధర్మరాజు "ఇంద్రా!

నాసోదరులును భార్యయు లేనిదే నాకుస్వర్గ మెందులకు. వారిని గూడఁ గొనిపొ" మ్మనెను. ఇంద్రుఁడు "వారచ్చటనున్నా రనెను. అంత ధర్మరాజు ఇంద్రునకుఁ దనతోనున్న శునకముం జూపి "నాతో నిది వచ్చుచున్నది. దీనినిఁ గూడ రానిచ్చెదవా" యనెను. ఇంద్రుఁడునవ్వుచు "రాజా! ఇటువంటిమాటలా చెప్పెదవు. కుక్కను దాఁకిన స్నానము చేయవలయును. దీనిని స్వర్గమునకుఁ దీసికొని రమ్మనుచున్నా" వనెను. ధర్మరాజా మాటల నూఱడిలక, "యిది రాకున్నచో నేనును రాను. ఇచ్చటనె నీకొఱకుఁ దప మొనరించుచుండెద" ననెను. అంతలో నత్యద్భుతముగ నాశునక మంతర్ధానము చెందెను. ధర్మజుని యెదుట యముఁడు నవ్వుచు నిలఁబడి "యుధిష్ఠిరా! నీహృదయముఁ బరీక్షింపవచ్చితిని. ప్రపంచమున నీసాటివచ్చువా రెవ్వరు లేరు. యథేచ్ఛ నమరావాసమునకుఁ బొమ్మని యంతర్హితుఁ డయ్యెను. ధర్మజుఁ డప్పు డింద్రునివిమాన మెక్కెను. అదియు నల్లనల్లన పైపై కెగసి స్వర్గముఁ జేరెను.

విమానము దిగినంతనె ధర్మరాజు తనసహోదరులనరసెను. వారతని కెచ్చటఁ గనఁబడలేరు. అంత నతఁడు కోపముతో "పాకశాసనా ! ఇదియేనా నీసత్యము ? నాతమ్ములను భార్యం జూపు మనెను అంత నింద్రుఁడు మునుల గొందఱఁ బిలిచి యీతని కిష్టము వచ్చినవన్నియుఁ జూపింపుఁ" డని యాజ్ఞాపించెను. ధర్మరాజన్నిటికన్న ముందఱఁ దనతమ్ములను ద్రౌపదిని జూపు" మనెను.